తపస్య సంవత్సరము 08.08.2015

# సంపూర్ణ త్యాగము - 2

**1. స్వమానము –** నేను బ్రహ్మాబాబా సమానంగా నిమిత్తుడిని... చేసేవారు, చేయించేవారు బాబా.

- ఎంతో పెద్దవారైన బ్రహ్మాబాబా యజమాని అయినప్పటికీ సదా స్వయాన్ని నిమిత్త సేవాధారిగా భావిస్తూ నడుచుకున్నారు అలాగే ఫాలో ఫాదర్. 'నేను నిమిత్తుడిని' – ఈ స్మృతితో అతీతంగా మరియు బాబాకు ప్రియంగా అనుభవం చేసుకుంటాము.
- బ్రహ్మాబాబా నిమిత్తవ్వడాన్ని చూసి ఎంతోమంది బ్రాహ్మణులుగా తయారయ్యారు. అలాగే మీరు కూడా ఏ కార్యం చేసినా, నేను అనేకులకు నిమిత్తుడను, నేను ఏ కర్మను చేస్తానో, నిమిత్త ఆత్మనైన నన్ను చూసి అందరూ చేస్తారు అని గుర్తుంచుకోండి.
- పూర్తి విశ్వం నుండి కేవలం కోట్లలో కొద్ది మంది ఆత్మలను మాత్రమే స్వయంగా భగవంతుడు విశ్వ సేవకు నిమిత్తంగా చేసారు. నిమిత్తంగా అయినందుకు వచ్చే ఆత్మిక నషా ఎంత ఉన్నతంగా చేస్తుందో అంత వినయంగానూ చేస్తుంది.

**2. యోగాభ్యాసం –**

1. **శివ భగవానువాచ –** 'బాబా నిమిత్తమాత్రంగానే శరీరాన్ని ఆధారం చేసుకుంటారు, ఆధారము అనుకున్న కారణంగా అధీనమవ్వరు. అలాగే మీరు కూడా నిమిత్తమాత్రంగా అయ్యి శరీరాన్ని ఆధారం చేసుకున్నారని భావించండి.' శరీరంలోకి రావడము మరియు వెళ్ళడమును అభ్యాసము చెయ్యండి.
2. చేసేవారు, చేయించేవారు బాబాయే, వారే యజ్ఞానికి యజమానులు, వారే అంతా చేయిస్తున్నారు, నేను కేవలం నిమిత్తమాత్రుడిని, నేను తోలుబొమ్మను, నా బంధం బాబా చేతిలో ఉంది, వారు ఎలా ఆడిస్తే నేను అలా ఆడుతాను... అన్న పాఠము బ్రహ్మాబాబాకు పక్కాగా ఉండేది. బ్రహ్మాబాబా లోని ఈ నిమిత్త భావము వారిని నంబరు వన్‌గా చేసింది... మనం కూడా రోజంతా దీనిని అభ్యాసం చేద్దాము.

**3. ధారణ - 'నాది', 'నేను' యొక్క త్యాగము**

- 'నాది', 'నేను' అన్నవి మాయకు ద్వారాలు, అందుకే వాటిని త్యాగం చెయ్యండి.
- 'నాది–నాది' అనేవారు మురికిగా అవుతారు, 'నీది–నీది' అనేవారు తీరం చేరుతారు.
- 'నాది', 'నేను' ఉన్న చోట చింత ఉంటుంది.. కావున 'నాది', 'నేను' అని అన్నప్పుడల్లా 'నేను ఆత్మను' మరియు 'నా బాబా' అని అనడం అభ్యాసం చెయ్యండి...

**4. చింతన -**

- 'నాది', 'నేను' – వీటిని త్యాగం చెయ్యడం ఎందుకు అవసరము?
- 'నాది', 'నేను' అన్న సంకెళ్ళ నుండి ఎలా ముక్తులవ్వాలి? ఇందుకోసం చెయ్యవలసిన విశేష పురుషార్థము/అభ్యాసము/అటెన్షన్ ఏమిటి?
- నిమిత్త భావము అంటే అర్థము ఏమిటి? నిమిత్తభావం యొక్క ఆవశ్యకత మరియు మహత్వము ఏమిటి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! మహాభారత యుద్ధం ముగిసిన తర్వాత, నా కారణంగా మనం యుద్ధంలో గెలిచాము అని పంచ పాండవులు గొడవపడసాగారు. వివాదం పెరగడంతో వారు సమాధానం కోసం శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళారు... శ్రీకృష్ణుడు వారిని బార్బరికుడు(భీముని మనవడు) వద్దకు తీసుకువెళ్ళాడు. అతడు 18 రోజుల పూర్తి యుద్ధాన్ని తటస్థంగా ఉండి చూసాడు. బార్బరికుడు ఇలా అన్నాడు – పూర్తి యుద్ధంలో నాకు కేవలం ప్రభువు యొక్క స్వదర్శన చక్రమే కనిపించింది, అదే శత్రువులను సంహరించింది, యుద్ధంలో విజయాన్ని తెచ్చిపెట్టింది. దీనితో పాండవుల అహంకారం నశించింది. భావము... నిమిత్తభావాన్ని ధారణ చెయ్యాలి, నేను అన్నదాన్ని త్యాగం చెయ్యాలి. సత్యమేమిటంటే అన్ని సేవలను చేసేవారు, చేయించేవారు అయిన బాబాయే చేయిస్తున్నారు, మనం కేవలం నిమిత్తమాత్రులము.